Series JBB

SET-4

Code No. **11**

Roll No. | | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

| సూచనా | NOTE |
|---|---|
| (I) ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **11** పుటలు ఉన్నాయో లేదో చూడండి. | (I) Please check that this question paper contains **11** printed pages. |
| (II) విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి. | (II) Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (III) **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి. | (III) Please check that this question paper contains **17** questions. |
| (IV) సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుససంఖ్యను రాయండి. | (IV) Please write down the Serial Number of the question in the answer-book before attempting it. |
| (V) ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు. | (V) 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

## విభాగం - ఎ

**1.** క్రింది గద్య భాగాన్ని చదివి దిగువనీయబడిన ప్రశ్నలకు సరైన జవాబులను ఎన్నుకొని రాయండి : *5×2=10*

భిన్నత్వంలో ఏకత్వంతో అలరారుతున్న భారతదేశ ప్రజలను ఉన్నత స్థానంలో నిలబెడుతున్నది పురాణేతి సాహిత్యం. భారతీయ సంస్కృతిలో సాహిత్యానికి గల ప్రాధాన్యతను, ప్రాచీన సాహిత్యాన్ని చదవడం వల్ల కలిగే ప్రయోజనాన్ని మనం అవగతం చేసుకోవాలి. భారతదేశ భౌగోళిక సౌందర్యం, భారతీయుల జీవితవృత్తం, వారి ధర్మాభినిరతి, లౌకిక పారలౌకిక జీవిత ధర్మాలు, మానవ జీవిత సాఫల్యానికి దోహదం చేసే అపార శాస్త్రపరిజ్ఞానం, రాజనీతి, అర్థనీతి ఒకటేమిటి అన్నీ వాల్మీకి వ్యాసకృత రామాయణ భారతాది ఇతిహాస పురాణాలలో నిక్షిప్తములై ఉన్నవి. ఇప్పటికీ యావత్ప్రపంచ ప్రజలకూ అతిప్రీతి పాత్రమైన మానవత్వపు విలువలను ఈ మహాగ్రంథాలు అందిస్తూ ఉన్నవి. పేదలూ, ధనికులూ, అబలలూ, పశుపక్ష్యాదులు, తరులతాగుల్మాదులు యక్షరాక్షస గంధర్వ విద్యాధరులు, అటవికులూ, నాగరికులు, కొండలూ, లోమలు, మునులు, మాయావులు, దయాళులు, పదునాల్గులోకాలు, పదునాల్గు విద్యలూ, అరవైనాల్గు కళలూ అన్నీ తమతమ జాడలను చూసుకుంటాయి. ఈ పురాణ వాఙ్మయ దర్పణంలో, రామాయణం, మహాభారతం, పదునెన్మిది పురాణాలూ, కథాసరిత్సాగం అనే పుస్తకాలను సాధ్యమైనంత విపులంగా చదువుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది స్వాతంత్ర్య సమరయోధుడు, దేశభక్తుడు చక్రవర్తుల రాజగోపాలాచారి భారతాత్మను అర్థం చేసుకోవాలంటే రామాయణ భారతాలను చదివి తీరవలసిందేనని సందేశమిచ్చినారు. నవ భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ "డిస్కవరీ ఆఫ్ ఇండియా" లో మహాభారత రామాయణాలను గూర్చి రాస్తూ అవి భారతీయ సంప్రదాయ విజ్ఞాన సర్వస్వాలని, భారతీయులను ఏక సూత్రంతో కలిపే సందేశ కావ్యాలనీ, భారతీయుల తత్వచింతనకు, భారతీయుల బహుముఖ భావ విజ్ఞానానికి ప్రతీకలని ఉగ్గడించాడు. "**గీత** నాతల్లి" అని గాంధీజీ భగవద్గీత పట్ల తన శ్రద్ధాభిమానాలను ప్రకటించాడు. మన భారతీయ ప్రాచీన సాహిత్యంతో పరిచయం లేకపోతే భారతీయ భాషలలో దాదాపు రెండువేల ఏండ్ల నుంచి వెలువడిన సాహిత్యాన్ని తల స్పర్శిగా అవగాహన చేసుకోలేము. మన

దివ్యక్షేత్రాల సంగతి తెలియరాదు. మన పుణ్యాతీర్థాల మహాత్మ్యం అవగతం కాదు. కొన్ని పదబంధాలకు, కొన్ని జాతీయాలకు, కొన్ని కథలకు, కొన్ని పొడుపుకథలకు వెనుక ఉన్న ఆంతర్యం స్పష్టంగా ప్రత్యక్షం కాదు. మన తెలుగులో ఇప్పటి దిన పత్రికలలో అత్యాధునిక కవితల్లో, నవలల్లో, కథల్లో, నాటికల్లో, కార్టూనుల్లో, జనవ్యవహారంలో ఉన్న కబంధహస్తాలు, పరశురామ ప్రీతి, చుప్పనాతి, హనుమంతునితోక, రామబాణం, విశ్వామిత్రసృష్టి, భగీరథ ప్రయత్నం, బలి, నైవేద్యం, యజ్ఞం, సర్పయాగం, మారణహోమం, స్వర్గం–నరకం, రావణాసురునికాష్ఠం, చిదంబరరహస్యం, లక్ష్మణరేఖ, హిరణ్యాక్షవరాలు, నల భీమపాకం, భీష్మ ప్రతిజ్ఞ, కుబేరసంపత్తి, ఇంద్రభవనం, లక్ష్మీ పుత్రుడు, దేవేంద్రపదవి, పుష్పకవిమానం, ఘోష యాత్ర, ధర్మ రాజు వంటి మాటలు చిమ్మే అర్థాన్ని పురాణాలు తెలియకపోతే అవగతం చేసుకోవడం అసాధ్యం. పురాణేతి హాసాలతోపాటు, వీటినీడల్లో నడచిన మరికొన్ని పుస్తకాలున్నవి పురాణాలు పద్దెనిమిది, ఉపపురాణాలు పద్దెనిమిది. ఇతిహాసాలు రెండు ఇవికాక తమకథలకు పురాణ సంకాశములైన కొన్ని పుస్తకాలున్నవి. వాటిలో ముఖ్యంగా పేర్కొనదగినవి రెండు. క్రీ.శ. ఒకటవ శతాబ్దంలో గుణాఢ్యుడు రచించిన బృహత్కథ (కథా సరిత్సాగరం). ఈ శతాబ్దంలో మనకు సమకాలీనులైన మధిర సుబ్బన్న దీక్షితులు రాసిన కాశీమజిలీ కథలు, మన ప్రాచీన సాహిత్యంలో శైవ మత ప్రభావంతో బసవపురాణం వచ్చింది. ఇందులో వీరశైవ మతాన్ని స్థాపించిన బసవేశ్వరుని జీవితగాథ, మరికొందరి శివభక్తుల జీవిత కథలున్నవి. పురాణ వాఙ్మయంతో పరిచయం భారతీయతా లక్షణం, జాతీయతాలక్షణం, విశిష్టవ్యక్తిత్వ లక్షణం, ఉత్తమ అధ్యేత లక్షణం.

**ప్రశ్నలు :**

(i) 'గీత' నాతల్లి అనిదేనిపట్ల గాంధీజీ తన శ్రద్ధాభిమానాలను ప్రకటించాడు.

(అ) భారతం

(ఆ) రామాయణం

(ఇ) భాగవ తం

(ఈ) భగవద్గీత

(ii) "భారతాత్మను అర్థం చేసుకోవాలంటే రామాయణ, భారతాలను చదివి తీరాల్సిందే" అన్నది ఎవరు ?

(అ) పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

(ఆ) చక్రవర్తుల రాజగోపాలాచారి

(ఇ) సర్దార్ వ ల్లభాయ్ పటేల్

(ఈ) బాబూ రాజేంద్ర ప్రసాద్

(iii) "బృహత్కథ" ను రచించినదెవరు ?

(అ) కౌటిల్యుడు

(ఆ) చాణక్యుడు

(ఇ) గుణాఢ్యుడు

(ఈ) పతంజలి

(iv) వీరశైవ మతాన్ని స్థాపించిన దెవరు ?

(అ) బసవేశ్వరుడు

(ఆ) శివుడు

(ఇ) తిన్నడు

(ఈ) సోమనాథుడు

(v) కింది వానిలో సుబ్బన్న దీక్షితుల రచన ఏది ?

(అ) పంచతంత్ర కథలు

(ఆ) కాశీమజిలి కథలు

(ఇ) చందమామ కథలు

(ఈ) బేతాళ కథలు

## విభాగం – బి

**2.** క్రింద సూచించిన విధంగా, పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×5=5*

విశాఖపట్టణంలోని డాబాగార్డెన్స్‌లో నివసిస్తున్న నవీన్ తమ విశాఖ నగరంలో జరిగిన నావికా దినోత్సవాలను గురించి వివరిస్తూ గుంటూరు ఆరండేల్ పేటలో ఉన్న తన మిత్రుడు శేఖర్‌కు, రాసినట్లుగా లేఖ రాయండి.

**3.** ఈ కింది వానిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు (200) రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×8=8*

(i) వరకట్నం – నిర్మూలన

(ii) విజ్ఞాన విహార యాత్రలు

(iii) ప్రచారసాధనాలు

(iv) కంప్యూటర్ – ఆవశ్యకత

## విభాగం – సి

**4.** ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి : *4×1=4*

"మా సర్దారుడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె, నీ"

(i) పై పద్య పాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(అ) ఉత్పలమాల

(ఆ) చంపకమాల

(ఇ) మత్తేభం

(ఈ) శార్దూలం

(ii) పై పద్య పాదంలో ఏ గణాలు కలవు ?

(అ) భ–ర–న–భ–భ–ర–వ

(ఆ) స–భ–ర–న–మ–య–వ

(ఇ) న–జ–భ–జ–జ–జ–ర

(ఈ) మ–స–జ–స–త–త–గ

(iii) పై పద్య పాదంలో యతిమైత్రి స్థానం ఎన్నవ అక్షరం ?

(అ) 13

(ఆ) 14

(ఇ) 10

(ఈ) 11

(iv) పై పద్యపాదంలో మొత్తం ఎన్ని అక్షరాలుంటాయి ?

(అ) 21

(ఆ) 19

(ఇ) 20

(ఈ) 22

**5.** క్రింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైనదానిని ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) "హనుమంతుడు సముద్రమును దాటెను మహాత్ములకు సాధ్యం కాని కార్యం కలదా !" ఇందులోని అలంకారం ఏమిటి ?

(అ) క్రమాలంకారం

(ఆ) అతిశయోక్తి అలంకారం

(ఇ) అర్థాంతరన్యాసాలంకారం

(ఈ) ఉపమాలంకారం

(ii) ఉపమానమునకును, ఉపమేయమునకును సామ్యము చెప్పటను ఏ అలంకారం అంటారు ?

(అ) ఉపమాలంకారం

(ఆ) అర్థాంతర న్యాసాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం

(ఈ) క్రమాలంకారం

**6.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరియైన దానిని ఎన్నుకొని రాయండి : *4×1=4*

(i) 'రుగాగమ సంధి' కి ఉదాహరణ ఏది ?

(అ) మోసపోక

(ఆ) చిట్టెలుక

(ఇ) బీదరాలు

(ఈ) చిట్టచివర

(ii) 'వాడుగొట్టె' ఇది ఏ సంధి ?

(అ) త్రిక సంధి

(ఆ) గసడదవాదేశ సంధి

(ఇ) రుగాగమ సంధి

(ఈ) పడ్వాది సంధి

(iii) ఆమ్రేడితము అనగా ?

(అ) ద్విరుక్తము యొక్క పరరూపము

(ఆ) మొదటిసారి పలికినది

(ఇ) సంయుక్త రూపము

(ఈ) అచ్చు రూపము

(iv) "కర్మధారయములందు ము వర్ణకమునకు పుంపులగు" ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(అ) పడ్వాది సంధి

(ఆ) ఆమ్రేడిత సంధి

(ఇ) పుంప్వాదేశ సంధి

(ఈ) రుగాగమ సంధి

**7.** కింది ప్రశ్నలకు దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని గుర్తించిరాయండి : *2×1=2*

(i) 'జయశ్రీ' ఇది ఏ సమాసం ?

(అ) ద్విగు సమాసం

(ఆ) ద్వంద్వ సమాసం

(ఇ) రూపక సమాసం

(ఈ) బహుప్రీహి సమాసం

(ii) 'అన్య పదార్థ ప్రధానమైనది' ఏ సమాసం ?

(అ) ద్విగు సమాసం

(ఆ) ద్వంద్వ సమాసం

(ఇ) బహుప్రీహి సమాసం

(ఈ) రూపక సమాసం

**8.** కింది జాతీయాల్లో **రెండింటికి** అర్థంరాసి సొంతవాక్యాల్లో ప్రయోగించండి : *2×2=4*

(i) చమత్కారం

(ii) కన్నులపండుగ

(iii) వీనులవిందు

(iv) కష్టఫలం

**9.** కింది వాటిలో **రెండు** సామెతలకు అర్థాలు రాయండి : *2×1=2*

(i) చేతులు కాలిన తరువాత ఆకులు పట్టు కొన్నట్లు

(ii) తన్నితే బూరెల బుట్టలో పడ్డట్టు

(iii) నిండు కుండ తొణకదు

(iv) తాచెడ్డకోతి వనమెల్ల చెరచినట్లు

**10.** క్రింది పదాలకు, దిగువ ఇచ్చిన వాటిలో సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) 'కౌముది'

(అ) కలువ, తామర

(ఆ) వెన్నెల, చంద్రిక

(ఇ) కైరవం, జ్యోత్స్న

(ఈ) చీకటి, చంద్రిక

(ii) 'నభము'

(అ) నేల, గగనం

(ఆ) వాసము, వాతము

(ఇ) ఖచారం, ఖద్యోతు

(ఈ) ఆకాశం, నింగి

## విభాగం – డి

**11.** కింది వానిలో ఏదైన **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) రాజధానిగా వెలుగొందిన అమరావతి గొప్పతనాన్ని విశ్లేషించండి.

(ii) శిశువుల పెంపకంలో పక్షులకు, మానవులకు మధ్య ఉన్న సామ్యాలను రాయండి.

**12.** కింది ప్రశ్నల్లో **ఒక** ప్రశ్నకు క్లుప్తంగా సమాధానం రాయండి : *1×2=2*

(i) 'సంసార విషవృక్షమునకు రెండు ఫలముల మృత తుల్యములు' ధన్యుడు పాఠాన్ని ఆధారంగా చేసుకొని దీని గురించి వివరించండి.

(ii) మహిళావరణం రచయిత్రులు ఏ ఏ రంగాలకు చెందిన స్త్రీల వివరాలు సేకరించాలను కున్నారు ?

**13.** కింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) అన్నాయ్ ! ఈ లెక్క చెప్పి పడుకోకూడదా !

(ii) మీరెక్కడున్నా, నేనెక్కడున్నా తమ పాదాలకు ప్రణమిల్లే అవకాశాన్ని మహా అదృష్టంగా భావిస్తాను.

(iii) వరిచేలో నీరు పడ్డది నీవు రావాలి.

(iv) సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు.

**14.** కింది పద్యాలలో **ఒక** దానికి ప్రతిపదార్థం రాయండి : *1×7=7*

(i) ఆకంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నంగడు నంగలార్చెదవుమేలే ? లెస్స ! శాంతుండవే !
నీకంటెన్ మతిహీ నులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గందభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్ !

(ii) చిక్కని పాలపై మిసిమి జెందిన మీగట పంచదారతో
మెక్కినభంగి నీవిమల మేచకరూప సుధారసంబునా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్
దక్కె నటంచు జుట్టెదను దాశరథీ కరుణాపయోనిధీ

**15.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *1×4=4*

(i) సజ్జన లక్షణాలు పేర్కొనండి.

(ii) హనుమంతుడు సముద్రాన్ని లఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?

**16.** కింది వానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) స్త్రీ రత్నముల్ పూజ్యులేయవ మానంబు ఘటింపరాదు

(ii) ప్రవాహ తరంగాలు ఆకాశానికెగిశాయి

(iii) అన్నీగొప్పరోజులే మానవ చరిత్రలో

(iv) శివుని యర్ధాంగలక్ష్మి కాశియి వ్వీటి మీద నాగ్రహాము దగునె

**17.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి : *2×4=8*

(i) రామలక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెల్పండి.

(ii) సీతారాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి.

(iii) సీతాపహరణం గురించి రాయండి.

(iv) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి.